క్లుప్తంగా

జాతీయ అథ్లెటిక్స్‌లో ప్రతిభ


నామాయి రుచిత

దిలావర్‌పూర్: దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన అథ్లెటిక్ క్రీడాకారిణి నామాయి రుచిత 38వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటింది. తమిళనాడులోని కోయంబత్తూర్‌లో ఈనెల 7 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన పోటీల్లో అండర్ 20 విభాగంలో 100 మీటర్స్ హర్డిల్స్‌లో సిల్వర్ మెడల్ సాధించింది. రుచితను దిలావర్ పూర్ వీడీసీతోపాటు పలువురు అభినందించారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి


అవగాహన కల్పిస్తున్న మేనేజర్ ప్రతిమారెడ్డి

లక్ష్మణచాంద: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాచాపూర్ సమీపంలో రోడ్డు భద్రత నియమాలపై శనివారం వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం తదితర రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు. ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం సురక్షితమన్నారు. ఏఎస్సై బి.నారాయణరెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు శంకర్, వాహిద్, కానిస్టేబుల్ అశోక్, ఆర్టీసీ సిబ్బంది రమణ, దేగం భాస్కర్ పాల్గొన్నారు.

శబరికి పాదయాత్ర


పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప భక్తబృందం

నిర్మల్‌ఖిల్లా: జిల్లాకేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన గురుస్వామి జి.శ్రీనివాస్, తన అయ్యప్ప భక్త బృందంతో కలిసి పాదయాత్రగా శబరికి వెళ్లారు. రోజుకు 30–40 కి.మీ నడుస్తూ రాత్రి సేదతీరుతారు. 40 రోజులు దాదాపు 1500 కి.మీ పాదయాత్ర కొనసాగిస్తారు. వచ్చేనెల చివరినాటికి అక్కడికి చేరుకుంటారు. అక్కడ కొండనుఎక్కి అయ్యప్ప స్వామివారిని దర్శనం పూర్తి చేసుకుంటామని గురుస్వామి శనివారం తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


హెచ్‌ఎంను సన్మానిస్తున్న గ్రామస్తులు

కుంటాల: మండలంలోని అంబకంటిలో శివాలయ నిర్మాణాన్ని పునఃనిర్మిస్తున్నారు. ముధోల్ మండలం బోరిగాం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, భైంసాకు చెందిన ప్రజోత్‌కుమార్ తనవంతుగా రూ.50 వేలు విరాళాన్ని శనివారం గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి అభినందించారు. ఉపాధ్యాయుడు రవి, ఎస్పీఎం మధుకర్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ


తనిఖీ చేస్తున్న ఎస్సై సాయికుమార్

లోకేశ్వరం: గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయికుమార్ అన్నారు. మండలంలోని పుస్పూర్ శివారు ప్రాంతంలో శనివారం వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.
కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో శనివారం రాత్రి ఎస్సై హన్మాండ్లు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. అక్రమంగా మద్యం డబ్బులు, తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

ముగిసిన సప్తాహం

కుభీర్: మండలంలోని పార్డి(కె) గ్రామంలో గతవారం రోజులుగా కొనసాగుతున్న తాళ సప్తాహం శనివారంతో ముగిసింది. రాజరాజేశ్వర మందిరంలో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. అనంతరం శోభాయాత్ర నిర్వహించారు. ఇందులో కుభీర్, కస్రా, జామ్‌గాం, రంజని, పల్సి గ్రామాల భక్తులు పాల్గొన్నారు.


దీపాలను కొనుగోలు చేస్తున్న మహిళలు


విక్రయానికి సిద్ధంగా దీపాలు


వివిధ ఆకృతుల్లో ప్రమిదలు

దీపావళి సందడి

దీపావళి పర్వదినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శనివారం సందడి మొదలైంది. దీపాలు, బంతిపూలు, టపాసులు కొనుగోలు చేసేందుకు జనం తరలిరావడంతో మార్కెట్లు కళకళలాడాయి. జిల్లాకేంద్రంలోని బస్టాండ్, పాత బస్టాండ్, వివేకానందచౌక్, శివాజీచౌక్, గాంధీచౌక్, బుధవార్‌పేట్ తదితర ప్రాంతాల్లోని దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసింది. ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి వ్యాపారులు తెప్పించిన వివిధ డిజైన్లలో ఉన్న దీపాలను కొనుగోళ్లు చేశారు. - సాక్షి ఫోటోగ్రాఫర్ నిర్మల్/తానూరు




తానూరు: టపాసులు కొనుగోళ్లు చేస్తూ..

పానికి వనంతో కొయ్యబొమ్మలకు ఊతం

- జిల్లాలో వనాలపై దృష్టి
- అటవీప్రాంతాలు, నర్సరీల్లో పెంపకం
- మొక్కలకు నీరందిస్తున్న పంచాయతీ సిబ్బంది

మామడ: జిల్లాలో కొయ్యబొమ్మల తయారీకి మంచి గుర్తింపు ఉంది. ఈ పరిశ్రమకు జాతీయ, అంతర్జాతీయంగా ఖ్యాతి గడిచింది. ప్రస్తుత రోజుల్లో పొనికి కర్ర దొరకకపోవడంతో వీటి తయారీపై తీవ్ర ప్రభావం పడుతోంది. జిల్లాలోని మామడ, ఖానాపూర్, కడెం, నిర్మల్ అటవీ క్షేత్ర పరిధిలో పొనికి వృక్షాలు భారీగా ఉండేవి. అడవులు అంతరించడం, అనువైన పరిస్థితులు తగ్గిపోవడంతో క్రమంగా పొనికి చెట్లు ఉనికి కోల్పోయే దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించిన మొక్కలతోపాటు అటవీప్రాంతం నుంచి సేకరించి 5 వేల పొనికి మొక్కలను నర్సరీల వద్ద, పలుచోట్ల నాటి పెంపకం చేపడుతున్నారు. ఈజీఎస్, పంచాయతీ అధికారుల నిర్వహణ చూసుకుంటున్నారు.

పొనికి వనం నిర్వహణపై దృష్టి

ఇక్కడి పొనికి వనాలు తగ్గిపోవడంతో ఉత్తరఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ నర్సరీ నుంచి వాహనంలో 4 వేల మొక్కలను అధికారులు తెప్పించారు.


లింగాపూర్‌లో ఏర్పాటు చేసిన పొనికి వనం

మామడ, సారంగపూర్ మండలాల్లోని అటవీ ప్రాంతంలో నాటారు. అక్కడి నుంచి తీసుకువచ్చిన పొనికి మొక్కలు, జిల్లా అటవీప్రాంతంలో లభించిన మొక్కలను సేకరించి నర్సరీలో పెంచారు. మామడ మండలం లింగాపూర్, రాయదారి, తోటిగూడ, జగదాంబతండా, సారంగపూర్ మండలం గోపాల్‌పేట్ అటవీ ప్రాంతంలో వనాలు పెంచుతున్నారు. జిల్లాలో మొదటి దశలో దాదాపు 10 ఎకరాల్లో వనాలు పెంచడంపై అధికారులు దృష్టిపెట్టారు.

పొనికి మొక్కలు నాటించాం



లింగాపూర్ పరిధిలో ఎకరంలో 680 పొనికి మొక్కలు నాటించాం. మొక్కలకు నీరందించడంతోపాటు సెగ్రిగేషన్ షెడ్‌లో తయారీ చేసిన ఎరువును వినియోగిస్తున్నాం. మొక్కలు ఏపుగా పెరిగాయి.
– రాణి, పంచాయతీ కార్యదర్శి, లింగాపూర్

‘నిధుల పక్కదారికి యత్నాలు’


మాట్లాడుతున్న భైంసా ఏఎంసీ చైర్మన్ రాజేశ్‌బాబు

కుభీర్: రోడ్ల మంజూరులో నిధులు పక్కదారి పట్టించేందుకు ఎమ్మెల్యే, ఆయన అనుచరులు బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్ యత్నిస్తున్నారని భైంసా ఏఎంసీ చైర్మన్ రాజేశ్‌బాబు, బీజేపీ గిరిజన నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల కోడ్ కన్నా వారం ముందు నియోజకవర్గంలో గిరిజన అవాస ప్రాంతాలకు రోడ్ల సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం ఎస్టీ ఎస్‌డీఎఫ్ నిధులు రూ.31.40 కోట్లు మంజూరు చేసిందన్నారు. పలుచోట్ల 11 బీటీ రోడ్లు వేయడానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కొన్నిచోట్ల బీటీ రోడ్లు ఉన్నా మరోసారి బీటీరోడ్లు మంజూరు చేయించారని అన్నారు. గిరి వికాస్ పథకంలో చవాన్ శంకర్, ఎంపీపీ కుమారుడు రాజేశ్వర్ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. సమావేశంలో రాంనాయక్ తండా సర్పంచ్ రాథోడ్ శంకర్, మాజీ సర్పంచ్ గోపిచంద్, నాయకులు గులాబ్, జాదవ్ గణపత్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు


పుస్పూర్‌లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

లోకేశ్వరం: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పుస్పూర్ గ్రామంలో ప్రధాన వీధుల గుండా శనివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అల్లర్లకు పాల్పడవద్దని అన్నారు. ఏఎస్సై దిగంబర్ పటేల్, సిబ్బంది ఉన్నారు.
భైంసారూరల్: మండలంలోని మహాగాం గ్రామంలో శనివారం పోలీసులు కవాతు నిర్వహించారు. పోలీసులు, కేంద్ర బలగాలతో ఆయా వీధుల్లో కవాతులో పాల్గొన్నాయి. భైంసారూరల్ సీఐ నైలు, భైంసారూరల్, కుభీర్, కుంటాల ఎస్సైలు శ్రీకాంత్, షరీఫ్, హన్మండ్లు పాల్గొన్నారు.
కుభీర్: ఓటర్లలో చైతన్యం నింపేందుకు మండలంలోని పార్డి(బి) గ్రామంలో పోలీసులు, బీఎస్‌ఎఫ్ జవాన్లు శనివారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. భైంసా రూరల్ సీఐ నైలు, రూరల్ ఎస్సై శ్రీకాంత్, కుంటాల ఎస్సై హన్మాండ్లు, కుభీర్ ఎస్సై ఎండీ.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

మాస్టిన్ కులస్తులకు సముచిత స్థానం ఇవ్వాలి

లక్ష్మణచాంద: రాష్ట్ర ప్రభుత్వం మాస్టిన్ కులస్తులకు సముచిత స్థానం ఇవ్వాలని సంఘం జిల్లా అధ్యక్షుడు దర్శణం సాయన్న కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ మాస్టిన్(మిషెట్ల)కులస్తులకు ఎలాంటి గుర్తింపు లేదన్నారు. ప్రభుత్వం తమను గుర్తించి దళితబంధు, గృహలక్ష్మి, ఇతర పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

దిలావర్‌పూర్: మండలకేంద్రానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. నిర్మల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచాడి శ్రీహరిరావు వారికి కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు అర్గుల రమణ, వసీం, సయ్యద్ యూసుఫ్, కట్కం రాజారెడ్డి, తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

నర్సాపూర్(జి): మండలంలోని చాక్‌పల్లి గ్రామానికి చెందిన షష్టి కులాల సంఘ సభ్యులు శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వైస్ ఎంపీపీ మ్యాదరి లక్ష్మి సుధాకర్ ఆధ్వర్యంలో ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సమక్షంలో వారికి గులాబీ కండువాలు కప్పారు.

విశ్వరూప సభకు తరలిన నాయకులు

ఖానాపూర్: హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన విశ్వరూప మహాసభకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు వాహనాల్లో వెళ్లారు. నాయకులు బిక్కి మురళికృష్ణ, మునుగూరి ప్రణీత్, మంద హరీశ్, జన్నారపు శంకర్, గొర్రె గంగాధర్, మునుగూరి భూమన్న, దేవేందర్, మానాల రాకేశ్, అశోక్, కళ్యాణ్, ప్రవీణ్, రాజేందర్, అరవింద్, మనోజ్, గంగారాం, రాజన్న, నరేందర్, ఆశన్న, శంకర్, రాజ్‌కుమార్, గజేందర్, తదితరులు ఉన్నారు.

పీహెచ్‌సీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

పెంబి: సమయపాలన పాటించని పెంబి పీహెచ్‌సీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం (ఎల్) న్యూడెమొక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మంచికంటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం 11గంటలు దాటిన సిబ్బంది లేకపోవడంతో రోగులు.. లక్ష్మణ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ఉండాలని, కాని ఒకరు కూడా రెగ్యులర్ లేరన్నారు. ఆరుగురు స్టాఫ్‌నర్సులు ఉండాల్సి ఉండగా ఒకరు లేకపోవడంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తున్నారని తెలిపారు. సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకోని, సరిపడా వైద్యులను నియమించాలని కోరారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

భైంసాటౌన్: పట్టణంలోని ఆటోనగర్‌లోగల తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో శనివారం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం జయంతిని సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించగా, ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ సాయినాథ్ ఉన్నారు.
కుంటాల: కుంటాల శాంతినికేతన్ పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూలిన బావి రక్షణ గోడ



పెంబి: మండలంలోని రాంనగర్ గ్రామంలో బావి చుట్టూ రక్షణగా ఉన్న రాళ్ల గోడ శనివారం సగం వరకు కూలింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. నీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన మూడు మోటార్లు కిందపడ్డాయి. బావికి రక్షణ గోడ లేకపోవడంతో చిన్నారులు, పశువులు అందులో పడిపోయే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు పట్టించుకుని తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

ప్రచారంలో ‘అల్లోల’ కుటుంబం


సోన్: సంగంపేటలో బీడీ కార్మికులను ఓటు అభ్యర్థిస్తున్న అల్లోల దివ్యారెడ్డి

సోన్: నిర్మల్ బీఆర్‌ఎస్ అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ ఆయన కుటుంబసభ్యులు దివ్యారెడ్డి, పల్లవిరెడ్డి మండల కేంద్రంతోపాటు సంగంపేట, కూచన్‌పెల్లి గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు మోహినొద్దీన్, కృష్ణ ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ విలాస్, రాంచంద్‌రెడ్డితో కలిసి బీఆర్‌ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటేసి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సోన్ సర్పంచ్ వినోద్ కుమార్, శ్రీనివాస్, అంబేకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

- గంజాల్ గ్రామంలో ఇంటింటా ప్రచారంలో బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ పాల్గొన్నారు. రాజేశ్వర్, వినోద్, స్వామి రాజమణి, లక్ష్మి పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలో బీఆర్‌ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. రాచాపూర్‌లో రైతు బంధు మండల అధ్యక్షుడు గంగారాం ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. మండల కేంద్రంలో యువ నాయకులు, పొట్టపెల్లి(కే), వడ్యాల్‌లో రాజేంద్రప్రసాద్, నరేశ్‌రెడ్డి ప్రచారం చేశారు. అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.
నర్సాపూర్(జి): మండలంలోని రాంపూర్‌లో శనివారం బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చేలలో ఏరిన పత్తిని రైతు ఇంటికి తీసుకువచ్చిన క్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పత్తి తూకం వేయడంలో సహాయం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని రైతును అభ్యర్థించారు. జీవన్‌రావు, సూర నారాయణ, శంకర్, ప్రవీణ్ ఉన్నారు.
మామడ: మండలంలోని కొరిటికల్ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమలను వివరిస్తూ బీఆర్‌ఎస్‌కు ఓటేసి ఎమ్మెల్యేగా అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు రాంకిషన్‌రెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, లింగారెడ్డి, రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

‘బీఆర్‌ఎస్‌కే మద్దతు’


సమావేశంలో పాల్గొన్న దివ్యాంగ సంఘనాయకులు

నిర్మల్‌ఖిల్లా: బీఆర్‌ఎస్‌కే తమ మద్దతు పలుకుతున్నట్లు స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. జిల్లాకేంద్రంలోని సంఘ భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఇసాక్ అలీ మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం దివ్యాంగులకు రూ.4,016 పెన్షన్ ఇస్తోందని తెలిపారు. త్వరలో విడతల వారీగా రూ.6,016 పెంచుతామని ప్రకటించడం హర్షనీయమన్నారు. మరోసారి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించేందుకు బీఆర్‌ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ, భగవాన్, సాయన్న, శ్రీనివాస్, శివ, గంగారాం, ముత్యం, రాజేశ్వర్, రహీం తదితరులు ఉన్నారు.

ఆదరించండి.. సేవకుడిలా పని చేస్తా


ఖానాపూర్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న జాన్సన్‌నాయక్


జన్నారం: పార్టీలో చేరిన వారితో జాన్సన్ నాయక్

- ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్

ఖానాపూర్: ఎమ్మెల్యేగా ఆదరిస్తే సేవకుడిలా పని చేస్తానని ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన కాలేరి జనార్దన్, లాండేరి చందు, గాండ్ల నాగరాజు, తదితరులు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని చెరువులు, కుంటలను మినీట్యాంకుబాండ్‌గా మారుస్తానన్నారు. ఖానాపూర్‌లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కిశోర్, చంద్రహస్, లింగన్న, రాకేశ్, రాజేశ్వర్, కళావతి పాల్గొన్నారు.
ఉట్నూర్‌రూరల్: ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతు సైకిల్‌పై గడ్డిమోపుతో ఇంటికి వస్తున్న సందర్భంగా ఎంపీపీ జైవంత్‌రావు రైతును ఆపి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామాల్లో పర్యటిస్తూ.. జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరుతున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

జన్నారం: జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు శనివారం సర్పంచ్ జాడి గంగాధర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఖానాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికలు అయ్యే వరకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, యువకులు పాల్గొన్నారు.

116 కొబ్బరికాయలు కొట్టిన అభిమాని..

జాన్సన్ నాయక్ భారీ మెజార్టీతో గెలవాలని జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన ఒదేల మనోజ్ వేములవాడలో 116 కొబ్బరికాయలు కొట్టాడు. ఆయన అభిమానిగా, గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ కార్తీక్‌రావు, గ్రామ పెద్దలు మనోజ్‌ను అభినందించారు.
ఇంద్రవెల్లి: బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె అన్నారు. శనివారం మండల కేంద్రంతో కేస్లాగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నాయకులు కోరెంగా సుంకట్‌రావ్, మీర్జా జీలానిబేగ్, గేడం భరత్, పద్వాల్ గోపాల్‌సింగ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే..అభివృద్ధి చేసి చూపిస్తా

- నిర్మల్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరిరావు


చింతల్‌చాందలో మాట్లాడుతున్న శ్రీహరిరావు

లక్ష్మణచాంద: ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే నిర్మల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని నిర్మల్ కాంగ్రెస్ అభ్యర్థి కూచాడి శ్రీహరిరావు పేర్కొన్నారు. మండలంలోని చాంతల్‌చాంద, మునిపెల్లి గ్రామాల్లో శనివారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. ప్రజలు చేతి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షుడు రాజేశ్వర్, నాయకులు అట్ల రాంరెడ్డి, అట్ల రవీందర్‌రెడ్డి, ఈటెల శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.


స్క్రీన్‌పై ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ


వీక్షిస్తున్న ప్రజలు

ప్రధాని ప్రసంగం వీక్షణ

కుభీర్: హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన విశ్వరూప మహాసభకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ మేరకు ప్రధాని ప్రసంగాన్ని వీక్షించేందుకు కుభీర్ బస్టాండ్ వద్ద బీజేపీ నాయకులు ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. మోదీ ప్రసంగాన్ని ప్రజలు, కార్యకర్త ఆసక్తిగా విన్నారు.